ఘనంగా గ్రాండ్‌ పేరెంట్స్‌ డే

గోల్కొండ: టోలిచౌకీ సూర్యనగర్‌ కాలనీలోని రవీంద్ర భారతీ పాఠశాలలో మంగళవారం గ్రాండ్‌ పేరెంట్స్‌ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తాతయ్య, అమ్మమ్మ, నానమ్మలను అనుసరిస్తూ అందరిని ఆకట్టుకున్నారు. మెహిదీపట్నం జోన్‌ డీన్‌ ప్రియామనీష్‌, ప్రధానోపాధ్యాయురాలు పి.శశికళ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజయనగర్‌కాలనీలో..

విజయనగర్‌కాలనీ: విజయనగర్‌కాలనీ రవీంద్ర భారతి పాఠశాలలో గ్రాండ్‌ పేరెంట్స్‌ డే ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ నానమ్మ, అమ్మమ్మ, తాతయ్యలతో కలిసి ఆడిపాడారు. మెహిదీపట్నం జోన్‌ డీన్‌ ప్రియామనీష్‌, ప్రిన్సిపల్‌ నూరీన్‌ ఫాతీమా తదితరులు పాల్గొన్నారు.


టోలిచౌకీ రవీంద్రభారతీ పాఠశాలలో..



విజయనగర్‌కాలనీ రవీంద్రభారతి పాఠశాలలో ..

ఆత్మహత్యల నివారణపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న డాక్టర్‌ ఎం.ఏ.కరీం



సదస్సులో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

సుల్తాన్‌బజార్‌: ప్రతి ఒక్కరి జీవితంలో సమస్యలు ఉంటాయని, వాటిని అధిగమించి జీవించాలని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం స్పెషల్‌ ఆఫీసర్‌ ప్రొఫెసర్‌ సరస్వతమ్మ తెలిపారు. తెలంగాణ విశ్వవిద్యాలయం సామాజిక శాస్త్రం, భౌగోళిక శాస్త్ర విభాగాలు అడ్వాన్స్‌ సైకాలజికల్‌ సర్వీసెస్‌ అసోసియేషన్‌ సంయుక్త ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణపై రెండు రోజుల సదస్సు నిర్వహించారు. ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... ఆత్మహత్యలను సామాజిక సమస్యగా పరిగణించాలని, సమాజంలోని అన్ని వర్గాల వారు వీటి నివారణకు కృషి చేయాలని కోరారు. సదస్సులో సైకాలజిస్టులు, క్లినికల్‌ సైకాలజిస్టులు డాక్టర్‌ స్వాతి, డాక్టర్‌ షణ్ముఖి, డాక్టర్‌ వీరేందర్‌, సైకాలజిస్ట్‌ విశేష్‌, డాక్టర్‌ శిల్ప పన్నాల, డాక్టర్‌ గంగాధర్‌రెడ్డి తదితరులు ఆత్మహత్యల నివారణలో వివిధ అంశాల గురించి వివరించారు. సామాజిక శాస్త్రం విభాగాధిపతి డాక్టర్‌ రవి, అధ్యాపకులు వినీత పాండే, భౌగోళికశాస్త్రం విభాగాధిపతి డాక్టర్‌ ఆనంద్‌, అడ్వాన్స్‌ సైకాలజికల్‌ సర్వీసెస్‌ అసోసియేషన్‌ జాతీయ కార్యవర్గ అధ్యక్షుడు కృష్ణభరత ఉపాధ్యక్షుడు మోహన్‌దేశ్‌ పాండే, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు రేణుకా లింగాల పాల్గొన్నారు.

పిల్లల్లో మానసిక దృఢత్వం పెంపొందించేందుకు కృషి చేయాలి

నాంపల్లి: పిల్లల్లో మానసిక దృఢత్వం పెంపొందించేందుకు కృషి చేయాలని తెలంగాణ సైకలాజికల్‌ అసోసియేషన్‌ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్‌ ఎం.ఏ.కరీం అన్నారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్పందన ఈద ఇంటర్నేషనల్‌ ఫౌండేషన్‌, తెలంగాణ సైకలాజికల్‌ అసోసియేషన్‌ సంస్థల సంయుక్తాధ్వర్యంలో మంగళవారం నాంపల్లి ప్రభుత్వ బాలుర జూనియర్‌ కళాశాలలో ఆత్మహత్యల నివారణపై తెలంగాణ రాష్ట్ర స్థాయి సూసైడ్‌ ప్రివెన్షన్‌ కాంటెస్ట్‌–2024, ఆత్మహత్యల నివారణపై విద్యార్థులకు అవగాహన సదస్సును చేపట్టారు. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు మానసిక అలజడులకు గురికాకుండా, మానసిక నైపుణ్యాలను బలపర్చుకునేలా పలు అంశాలపై ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. అనంతరం ఆత్మహత్యలకు నివారణకు హెల్ప్‌లైన్‌ లోగోను ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్‌ విజయ్‌ భాస్కర్‌ రెడ్డి, ఇన్‌చార్జి జయకృష్ణ, సబ్జెక్ట్‌ నిపుణులు రవి, షాజీయ ఫరత్‌, జయసుధ, సంగీత, వనజ అశోక్‌, అఫ్రీన్‌ సుల్తానా పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో బాపూరమణ అకాడమీ ఆధ్వర్యంలో సంత్‌ దత్త పాదానందస్వామి సంకలనం చేసిన సత్యార్థ రామాయణం పుస్తకావిష్కరణ సభ రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ..రామాయణంలోని పలు అంశాలను పుస్తక రూపకంలో తీసుకురావడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్‌ మామిడి హరికృష్ణ, సాహితీవేత్త ఓలేటి పార్వతీశం, ముల్లపూడి శ్రీదేవి, హనుమాన్‌ చాలీసా శ్రీనివాస్‌, శ్రీరామ చాలీసా వేణుగోపాల చార్యులు, సినీ రచయిత కాశీ విశ్వనాథ్‌, వేగిరాజు సుబ్బరాజు పాల్గొన్నారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మామిడి హరికృష్ణ తదితరులు

ఇండిగో ఎయిర్‌లైన్స్‌ సేవల్లో విఫలం

సిటీ కోర్టులు: ప్రయాణికులకు సేవలు అందించడంలో ఇండిగో ఎయిర్‌లైన్స్‌ విఫలమయ్యిందని హైదరాబాద్‌ వినియోగదారుల కమిషన్‌–2 అభిప్రాయపడింది. ఇందుకు ఎయిర్‌లైన్స్‌ సిబ్బంది పూర్తిగా బాధ్యతారాహిత్యంగా వ్యవహించారని స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళితే.. తిరుపతికి చెందిన పి.నవరత్నం తన కూతురు వివాహం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో 12 జూన్‌ 2023న నిశ్చయించారు. నవరత్నం 28 ఫిబ్రవరి 2023న ఇండిగో ఎయిర్‌ లైన్స్‌లో రూ.4.14 లక్షలతో 50 టికెట్లను బుక్‌ చేసుకున్నారు. వీరు బుక్‌ చేసుకున్న ఫ్లైట్‌ 11 జూన్‌ 2023న చెన్నైలో ఉదయం 4:30 గంటలకు బయలుదేరి అహ్మదాబాద్‌కు 6:15కు చేరుకోవాలి. అక్కడ ఫ్లైట్‌ మారి, మరో ఫ్లైట్‌లో 8:35కు బయలుదేరి ఇండోర్‌కు 9:40కి చేరుకోవాలి. అయితే 'సార్‌ మీ ఫ్లైట్‌ 3 గంటలకు పైగా ఆలస్యం అవుతుంది'అని అందుచేత మీరు కనెక్ట్‌ చేయబడిన ఫ్లైట్‌ ఎక్కడం కష్టం అవుతుందని చెప్పారు. మరో ఫ్లైట్‌ ఏర్పాటుచేయడానికి అదనంగా టికెట్‌ చార్జీలు అవుతాయని డిమాండ్‌చేసి వారి నుంచి అదనంగా డబ్బులు తీసుకొని మరో విమానాన్ని ఏర్పాటు చేశారు. వారికి ప్రత్యామ్నాయం లేకపోవడంతో ఒకేసారి విపరీతంగా చార్జీలు పెంచి వారి రూ.1.47 లక్షలను ఎయిర్‌లైన్స్‌ సిబ్బంది వసూలు చేశారు. అనంతరం బాధితుడు హైదరాబాద్‌లోని వినియోగదారుల కమిషన్‌–2 ఆశ్రయించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కమిషన్‌ అధ్యక్షులు వి.నర్సింహరావు, డి.శ్రీదేవి, వి.జనార్దన్‌ రెడ్డితో కూడిన బెంచ్‌ విచారణ చేపట్టింది. మొదటగా బాధితుడు చెల్లించిన రూ.4.14 లక్షలు, తర్వాత చెల్లించిన రూ.1.47 లక్షలను 12శాతం వడ్డీతో సహా చెల్లించాలని ఇండిగోకు సూచించింది. అంతేకాకుండా రూ.30 వేల పరిహారం, కోర్టు ఖర్చులకు మరో రూ.29 వేలు మొత్తం కలిపి రూ.6.20 లక్షలను 45 రోజుల్లోగా చెల్లించాలని ఇండిగో ఎయిర్‌లైన్స్‌ను కమిషన్‌ ఆదేశిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

పాతబస్తీలో ప్రత్యేక పూజలు

చార్మినార్‌: తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్‌ చైర్మన్‌ నిరంజన్‌ మంగళవారం పాతబస్తీలోని ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 10:30 గంటలకు చార్మినార్‌ భాగ్యలక్ష్మి ఆలయాన్ని సందర్శించిన ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హరిబౌలిలోని అక్కన్న మాదన్న ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో అక్కన్న మాదన ఆలయ కమిటీ అధ్యక్షుడిగా కొనసాగారు. పాతబస్తీలో పూజలు ముగించిన అనంతరం నాంపల్లిలోని యూసుఫేన్‌ బాబా దర్గాను సందర్శించి చాదర్‌ కప్పి మొక్కులు చెల్లించుకున్నారు.


భాగ్యలక్ష్మి అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న నిరంజన్‌

'ప్రజావాణి'కి స్పందన కరువు



చార్మినార్‌: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి స్పందన కరువైంది. ప్రతి సోమవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు ఎవరు హాజరుకావడం లేదు. గతంలో చేసిన ఫిర్యాదులకు ఎలాంటి మోక్షం లేకపోవడమో.. లేక సంబంధిత అధికారులు ఆయా సమస్యల పరిష్కారాన్ని పట్టించుకోకపోవడం..తెలియదు గాని ఈ సోమవారం ఒక్క ఫిర్యాదు కూడా నమోదు కాకపోవడం గమనార్హం. ఈ సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో చార్మినార్‌ జోనల్‌ జాయింట్‌ కమిషనర్‌ శైలజ, యూసీడీ డిప్యూటీ డైరెక్టర్‌ అమీనాబీ, వెటర్నరీ విభాగం డిప్యూటీ డైరెక్టర్‌ డాక్టర్‌ శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ రాజారావు, ఎలక్ట్రికల్‌ ఈఈ రామారావు తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు

అఫ్జల్‌గంజ్‌: కాంగ్రెస్‌ పార్టీలో కష్టించి పనిచేసే వారికి తగిన ప్రాధాన్యం ఉంటుందని ఆల్‌ ఇండియా కాంగ్రెస్‌ కమిటీ ఓబీసీ సెల్‌ కో ఆర్డినేటర్‌ నిర్మల్‌కుమార్‌ యాదవ్‌ పేర్కొన్నారు. నూతనంగా నియమితులైన రాష్ట్ర బీసీ కమిషన్‌ చైర్మన్‌ జి.నిరంజన్‌ను ఆయన ఘనంగా సత్కరించారు. అనంతరం నిర్మల్‌కుమార్‌ యాదవ్‌ మాట్లాడుతూ..సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా మారుతుందన్నారు.


నిరంజన్‌ను సత్కరిస్తున్న నిర్మల్‌కుమార్‌ యాదవ్‌

భక్తిశ్రద్ధలతో హోమం


హోమంలో సంత్‌ ఆశిష్‌పురి నాగబాబా తదితరులు

గోల్కొండ: ధర్మపరిరక్షణ కోసం అందరు కలిసి ముందుకు సాగాలని కాశీకి చెందిన సంత్‌ ఆశిష్‌పురీ నాగబాబా అన్నారు. మంగళవారం నానల్‌నగర్‌ తిరుపల్లి గడ్డలోని కోవెల రంగనాథ స్వామి ఆలయంలో హోమం నిర్వహించారు. నెల రోజుల పాటు జరిగే ఈ హోమం అనంతరం శివలింగ ప్రతిష్ఠ కార్యక్రమం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఈ.శ్రీనివాసరాజు తెలిపారు. జనార్దన్‌, ఎం.నర్సింహ తదితరులున్నారు.

వ్యాస రచన పోటీలకు ఆహ్వానం

చార్మినార్‌: నైతిక సమాజమే న్యాయమైన సమాజం అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నామని జమాతే ఇస్లాం హింద్‌ ఉమెన్స్‌ విభాగం ప్రతినిధి డాక్టర్‌ అస్రా మోహసినా తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనాలనుకునే వారు ఈనెల 13 నుంచి 20వ తేదీ లోపు తమ తమ వ్యాసాలను పంపాలని కోరారు. 18 నుంచి 30 ఏళ్ల వయసు లోపు అమ్మాయిలు, స్త్రీలు తమ వ్యాసాలను తెలుగు, ఇంగ్లిష్‌ భాషల్లో పంపవచ్చునన్నారు. మరిన్ని వివరాలకు 9515478080లో సంప్రదించాలన్నారు. వ్యాసరచన పోటీలో విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ప్రైజ్‌ మనీ అందజేస్తామన్నారు.

నియామకం



చాంద్రాయణగుట్ట: భాగ్యనగర్‌ గణేష్‌ ఉత్సవ సమితి చాంద్రాయణగుట్ట నియోజకవర్గం ఎగ్జిక్యూటివ్‌ సభ్యుడిగా సి.సాయిరాం నియమితులయ్యారు. ఈ మేరకు ఉత్సవ సమితి అధ్యక్షుడు జి.రాఘవ రెడ్డి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాయిరాం మాట్లాడుతూ..నియోజకవర్గంలో గణేష్‌ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వాహకులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు ఉత్సవ సమితి కార్యదర్శి కొడీ మహేందర్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

వృద్ధుడి అదృశ్యం



విజయనగర్‌కాలనీ: వృద్ధుడు అదృశ్యమైన ఘటన టప్పాచబుత్ర పోలీస్‌స్టేషన్‌ పరిధిలో మంగళవారం వెలుగుచూసింది. అడ్మిన్‌ ఎస్‌ఐ మహ్మద్‌ అమ్జద్‌ షరీఫ్‌ తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటకకు చెందిన శరణప్ప (75) ఇటీవల గోల్కొండలో ఉంటున్న తన కుమారుడి ఇంటికి వచ్చాడు. ఆదివారం కార్వాన్‌ కుమ్మజీ గూడలో ఉంటున్న కూతురు దగ్గరకు వెళ్లి వస్తానని బయటకు వెళ్లిన శరణప్ప ఆమె దగ్గరకు వెళ్లలేదు. ఆందోళన చెందిన కుటుంబసభ్యులు టప్పాచబుత్ర పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఫీల్‌ఖానాలో అక్రమ నిర్మాణం కూల్చివేత


అక్రమ కట్టడాన్ని కూల్చివేస్తున్న 14వ సర్కిల్‌ టౌన్‌ప్లానింగ్‌ సిబ్బంది

అబిడ్స్‌: అక్రమ నిర్మాణాల కూల్చివేతపై జీహెచ్‌ఎంసీ 14వ సర్కిల్‌ టౌన్‌ప్లానింగ్‌ అధికారులు దృష్టి సారించారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ ఆమ్రపాలి ఆదేశాల మేరకు బేగం బజార్‌ ఫీల్‌ఖానాలో మహదేవ్‌ మందిర్‌ ప్రాంగణంలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాల కూల్చివేత ప్రారంభించారు. అబిడ్స్‌ జీహెచ్‌ఎంసీ 14వ సర్కిల్‌ ఏసీపీ సయ్యద్‌ సైదుద్దీన్‌, సెక్షన్‌ అధికారి ముఖేష్‌ సింగ్‌ల ఆధ్వర్యంలో కూల్చివేతలు చేపట్టారు. అక్రమ కట్టడాలపై జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ కూల్చివేయాలని ఆదేశించడంతో మంగళవారం 14వ సర్కిల్‌ అధికారులు నడుంబిగించారు. అదేవిధంగా గౌలిగూడలో ఒక అక్రమ నిర్మాణాన్ని కూడా అధికారులు సీజ్‌ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఎంసీ సిబ్బంది మహరాజ్‌, పెంటయ్య, జగ్గు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలోనే తెలంగాణ సస్యశ్యామలం

అబిడ్స్‌: ఇందిరమ్మ రాజ్యంలోనే తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని టీపీసీసీ ఓబీసీ సెల్‌ సీనియర్‌ జనరల్‌ సెక్రెటరి పోల్కం శ్రీనివాస్‌ పేర్కొన్నారు. రాష్ట్ర నూతన కాంగ్రెస్‌ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌ గౌడ్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీనివాస్‌ మాట్లాడుతూ..మహేష్‌కుమార్‌ గౌడ్‌ ఆధ్వర్యంలో పార్టీ మరింత పటిష్టమవుతుందన్నారు. అన్నివర్గాల ప్రజలు కాంగ్రెస్‌ సంక్షేమ పథకాలను ఆదరిస్తున్నారన్నారు.


మహేష్‌కుమార్‌ గౌడ్‌ను సత్కరిస్తున్న పోల్కం శ్రీనివాస్‌


నిరంజన్‌ను సన్మానిస్తున్న వెంకటేష్‌

నిరంజన్‌కు సత్కారం

గౌలిపురా: తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్‌ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన నిరంజన్‌ను కాంగ్రెస్‌ పార్టీ సీనియర్‌ నాయకుడు, చార్మినార్‌ నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జి కె.వెంకటేష్‌ ఘనంగా సన్మానించారు. వెంకటేష్‌ మాట్లాడుతూ.. నిరంజన్‌ నేతృత్వంలోని బీసీ కమిషన్‌ రాష్ట్రంలోని బీసీలకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

చంద్రిక గ్రంథ మండలి అధ్యక్షుడిగా విజయ్‌ భాస్కర్‌

యాకుత్‌పురా: చంద్రిక గ్రంథ మండలి అధ్యక్షుడిగా శాలిబండ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్‌ విజయ్‌ భాస్కర్‌ ఎన్నికయ్యారు. మంగళవారం నిర్వహించిన మండలి సమావేశంలో సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పలువురు కవులు, రచయితల సాహిత్యాన్ని మండలి సహకారంతో ప్రచురిస్తామన్నారు. మండలి అభివృద్ధికి సభ్యుల సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

సన్మానం



చార్మినార్‌: తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్‌ చైర్మన్‌ జి.నిరంజన్‌ను పాతబస్తీకి చెందిన ప్రముఖులు మంగళవారం కలిసి సన్మానించారు. భాగ్యనగర్‌ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ చైర్మన్‌ గాజుల అంజయ్య తో పాటు సుల్తాన్‌ షాహి జగదాంబ ఆలయ కమిటీ చైర్మన్‌ రాకేష్‌ తివారి తదితరులు ఆయనకు శాలువా కప్పి బొకే అందజేసి అభినందనలు తెలిపారు.

రంగోళి పోటీలు


సాక్షి, సంజనలకు బహుమతిని అందజేస్తున్న దర్శన్‌ రెడ్డి

గౌలిపురా: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అంబికానగర్‌లో చిన్నారుల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ వినాయక విగ్రహం వద్ద రంగోళి పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలు సాక్షి, సంజనకు దర్శన్‌ రెడ్డి బహుమతిని ప్రదానం చేశారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



దూద్‌బౌలి: విద్యాభ్యాసంతో పాటు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించినప్పుడే ఆశించిన ఫలితాలు సాధిస్తారని హుస్సేనీయాలం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ అప్పియ చిన్నమ్మ అన్నారు. కళాశాల జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన రంగోలి పోటీలను ఆమె ప్రారంభించి ప్రసంగించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు జంతుశాస్త్ర విభాగంలోని వివిధ రకాల జంతువులను రంగోలి రూపంలో ఆకర్షణీయంగా చిత్రీకరించారు. వీటిని తిలకించిన ఆమె విద్యార్థులందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో జంతు శాస్త్ర విభాగం అధ్యాపకులు ప్రణీత, అనిత, శైలజ తదితరులు పాల్గొన్నారు.


లంగర్‌హౌస్‌లో..


అభయ వెంకటాద్రి అపార్ట్‌మెంట్‌లో..


టోలిచౌకీలో..


గౌలిపురాలో మార్కెట్‌లో..



ధూల్‌పేట్‌లో.. ఆనంద్‌ సింగ్‌, పప్పుమాత్రే


అశోక్‌నగర్‌ బాల గణేష్‌ ఆధ్వర్యంలో..


బాలగంగాధర్‌ తిలక్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో..


పూజల్లో గబ్బర్‌ సింగ్‌ సినిమా రమేష్‌, వైఎస్సార్‌ సీపీ నాయకుడు తిరుపతి శ్రీనివాసరావు


లంగర్‌హౌస్‌లోని విఘ్నేశ్వర ఉత్సవ సమితి ఆధ్వర్యంలో..



ఏవీఎస్‌లో.. ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌, సదానందం గుప్తా, శ్రీనివాస్‌ గుప్తా

గణనాథుడికి ఘనంగా పూజలు

గణేష్‌ నవరాత్రి ఉత్సవాలు అబిడ్స్‌, చార్మినార్‌, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో కొనసాగుతున్నాయి. వాడవాడల్లో ఏర్పాటు చేసిన మండపాలలో గణనాథుడికి మంగళవారం భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మండప నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు మండపాల వద్దకు వెళ్లి వినాయకులను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

– అబిడ్స్‌, చార్మినార్‌, మెహిదీపట్నం జోన్ల బృందం


ఓంనగర్‌లో.. ఎస్‌ఐ సాయితేజరెడ్డి, బీఆర్‌ఎస్‌ నాయకుడు నరేందర్‌ యాదవ్‌ తదితరులు


బంజారి దర్వాజలో ఏసీపీని సన్మానిస్తున్న బాబురావు తదితరులు


జాంబాగ్‌లో.. ఫిషర్‌మెన్‌ కమిటీ చైర్మన్‌ మెట్టు సాయికుమార్‌


గోషామహల్‌ కాంగ్రెస్‌ పార్టీ కార్యాలయంలో.. నందకిశోర్‌ వ్యాస్‌ తదితరులు


ఫీల్‌ఖానా ఆర్యన్‌ క్లబ్‌లో.. ఆర్ట్‌ యాక్టివిటీస్‌ అజిత్‌ హిందుజా, వేణుగోపాల్‌ తదితరులు


దుర్గానగర్‌లో.. బీఆర్‌ఎస్‌ జియాగూడ ప్రధాన కార్యదర్శి బాబు తదితరులు